'గీతాంజలి'తో నాణ్యమైన విద్య

కొత్తగూడెంలో 'గీతాంజలి పబ్లిక్ స్కూల్' ప్రారంభంలో ఎమ్మెల్యే

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం గణేశ్ టెంపుల్, జూన్ 10: భద్రాద్రి కొత్తగూడెం ప్రాంతంలో కొత్తగా ఏర్పాటుచేసిన గీతాంజలి స్కూల్‌తో ఇక్కడి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఐజీసీఎస్‌సీ, కేంబ్రిడ్జ్ ఇంటర్నేషనల్ సిలబస్‌లతో కూడిన విద్యాబోధనతో చైర్మన్ వేములపల్లి సుబ్బారావు కొత్తగూడెంలో ఏర్పాటుచేసిన గీతాంజలి పబ్లిక్ స్కూల్‌ను ఎమ్మెలే సాంబశివరావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంతర్జాతీయ ప్రమాణాలు, ఆధునిక హంగులతోపాటు నాణ్యమైన విద్య అందుతుండడం కొత్తగూడెం ప్రాంత ప్రజల అదృష్టమని అన్నారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా మాట్లాడుతూ.. ఏసీ గదులు, ఏసీ బస్సులతో, డిజిటల్ బోర్డులతో కూడిన పాఠశాల కొత్తగూడెం ప్రాంతంలో ఇదే మొదటిదని అన్నారు. స్కూల్ చైర్మన్ వేములపల్లి సుబ్బారావు మాట్లాడుతూ.. విద్య వ్యాపారంగా కొనసాగుతున్న నేటి సమాజంలో తాము మాత్రం నాణ్యమైన విద్యను సేవా దృక్పథంతో భద్రాద్రి కొత్తగూడెం ప్రాంత విద్యార్థులకు అందిస్తామని అన్నారు. స్కూల్ డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లు, సీపీఐ నాయకులు, స్కూల్ బాధ్యులు పాల్గొన్నారు.

విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లు : ఎమ్మెల్యే కోరం

ప్రచార కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కోరం

టేకులపల్లి, జూన్ 10: అర్హులందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మంగళవారం టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండలంలోని 36 గ్రామ పంచాయతీలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కోరం మాట్లాడుతూ లబ్ధిదారులు ప్రభుత్వం ఇచ్చిన నమూనా ప్రకారం ఇండ్లు నిర్మించుకోవాలని సూచించారు. నిరుపేదలందరికీ ఇండ్లు వస్తాయని, ఆందోళన చెందవద్దని అన్నారు. తహసీల్దార్ ఎల్.వీరభద్రం, ఎంపీడీవో గణేష్ గాంధీ, జిల్లా నాయకులు కోరం సురేందర్ పాల్గొన్నారు.

భూభారతిపై అవగాహన సదస్సు

అశ్వారావుపేట రూరల్, జూలై 10 : మండల పరిధిలోని మల్లాయిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం భూభారతి సదస్సు నిర్వహించారు. నారాయణపురం రెవెన్యూలో గల మల్లాయిగూడెం, పండువారిగూడెం, దిబ్బగూడెం, కొండతొగు, తాటినాగులగుంపు గ్రామాల రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కృష్ణ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించేందుకు ఈ సదస్సులు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో సర్వేయర్ నాగరాజు, వెంకటేశ్వరావు, కార్యదర్శి శ్రీకాంత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

డ్యాన్స్ పోటీల పోస్టర్ల ఆవిష్కరణ

ఇల్లెందు, జూన్ 10 : ఇల్లెందులో ఈ నెల 14వ తేదీన జరిగే రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి డ్యాన్స్ పోటీల పోస్టర్లను మంగళవారం ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతులమీదుగా ఆవిష్కరించారు. ఇల్లెందులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు డానియల్, లక్ష్మణ్, డాన్స్ మాస్టర్లు పాల్గొన్నారు. ఇల్లెందు డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ చంద్రభాను సైతం డ్యాన్స్ పోటీల పోస్టర్లను ఆవిష్కరించారు.

కారుణ్య నియామకాలకు ఇంటర్వ్యూలు

ఇల్లెందు రూరల్, జూన్ 10 : కారుణ్య నియామకాల కోసం మంగళవారం జీఎం కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. మెడికల్ ఇన్‌వాలిడేషన్ అయిన ఉద్యోగుల వారసులకు ఎస్‌హోటూజీఎం రామస్వామి, సీహెచ్‌పీ ఇన్‌చార్జి క్రిష్టాఫర్ ముఖాముఖి నిర్వహించారు.

నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేయాలి

ప్రాజెక్టు అండ్ ప్లానింగ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు

పరిశీలిస్తున్న ప్రాజెక్టు అండ్ ప్లానింగ్ డైరెక్టర్

ఇల్లెందు రూరల్, జూన్ 10 : నాణ్యత, సామర్థ్యం గల బొగ్గును ఉత్పత్తి చేయాలని ప్రాజెక్టు అండ్ ప్లానింగ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం జేకే 5 ఓసీ, నూతన జేకే కోల్‌మైన్స్ ప్రాజెక్టుకు సంబంధించిన పనులు, స్థలాలను క్వాలిటీ జీఎం కనకయ్య, ఎస్‌హోటూజీఎం రామస్వామితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి రోజువారి లక్ష్యాలను అధిగమించాలన్నారు. రవాణాకు ఎటువంటి ఆటంకాలు కలుగకుండా చూసుకోవాలన్నారు. ఉద్యోగులు రక్షణపరమైన జాగ్రత్తలు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. బొగ్గు నాణ్యత, సామర్థ్యం జీ-13 బొగ్గు ఉత్పత్తి అయ్యేలా చూడాలన్నారు. అనంతరం నూతన జేకే కోల్‌మైన్స్ ఓసీకి సంబంధించిన స్థలాలను పరిశీలించారు. త్వరలోనే పనులు పూర్తి చేసి బొగ్గు రవాణా జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కృష్ణమోహన్‌రావు, గోవిందరావు, ఉద్యోగులు పాల్గొన్నారు.

భూ భారతిని సద్వినియోగం చేసుకోవాలి

అదనపు కలెక్టర్ వేణుగోపాల్

దరఖాస్తులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ వేణుగోపాల్

కరకగూడెం, జూన్ 10: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సూచించారు. మంగళవారం మండలంలోని మోతే రెవెన్యూ గ్రామంలో నిర్వహించిన భూ భారతి సదస్సును ఆయన సందర్శించారు. రైతులతో మాట్లాడారు. ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు స్వీకరించారని తహసీల్దారును అడిగి తెలుసుకున్నారు. మొత్తం 171 దరఖాస్తులు వచ్చినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. హోసింగ్ పీడీ, తహసీల్దార్ కాంతయ్య, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

పినపాక, జూన్ 10: మండలంలోని పైలట్ ప్రాజెక్ట్ అయిన భూపాలపట్నం పంచాయతీలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరై పత్రాలు అందుకున్న వారు ఇంటి నిర్మాణం చేపట్టే ముందు పంచాయతీ కార్యదర్శికి, హౌసింగ్ ఏఈకి తెలియజేసి వారి చేత మార్కింగ్ చేయించుకుని మొబైల్ యాప్ ద్వారా గ్రౌండ్ లెవల్ ఫొటోలను జియో ట్యాగింగ్ చేసిన తరువాతనే ఇంటి నిర్మాణాలను ప్రారంభించాలని అన్నారు. హౌసింగ్ పీడీ శంకర్, ఎంపీడీవో సునీల్, హౌసింగ్ ఏఈ వినీత, పంచాయతీ కార్యదర్శులు చంద్రకుమార్, అశోక్, ఉమామహేష్ పాల్గొన్నారు.

అమ్మమాట- అంగన్‌వాడీ బాట ప్రారంభం

అశ్వారావుపేట : రంగాపురంలో అమ్మమాట అంగన్‌వాడీ బాటను ప్రారంభిస్తున్న సీడీపీవో

అశ్వారావుపేట రూరల్/ అశ్వారావుపేట టౌన్, జూన్ 10 : మండల పరిధిలోని కోయరంగాపురం, ఆసుపాక, కొత్తనారంవారిగూడెం గ్రామాల్లో అమ్మ మాట- అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని మంగళవారం సీడీపీవో ముత్తమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండన్నర సంవత్సరాల చిన్నారులను తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రాలల్లో చేర్పించాలని తల్లులకు సూచించారు. 5యేండ్లు నిండిన పిల్లలను బడికి పంపాలన్నారు. కిషోర బాలికలకు పోషణ ఆరోగ్యం శుభ్రతలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు పద్మావతి, సౌజన్య, వరలక్ష్మి, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ శ్రీకాంత్, హెచ్ఎం లీల, ఉపాధ్యాయులు సత్యనారాయణ, అంగన్‌వాడీ టీచర్లు సునీత, సావిత్రి, అంజలి, సరోజిని, ఉషా, రాజేశ్వరి, ఆశ కార్యకర్తలు, ఆయాలు, తల్లులు పాల్గొన్నారు.

బూర్గంపాడు, జూన్ 10: బూర్గంపాడు మండలం గొమ్మూరు గ్రామంలో మంగళవారం ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి పిల్లల తల్లిదండ్రులను, గ్రామస్తులను కలిసి గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలపై వివరించారు.

టేకులపల్లి, జూన్ 10 : మండల పరిధిలోని చింతోనిచెలక గ్రామంలో ఐసీడీఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో అమ్మమాట- అంగన్‌వాడీ బాట కార్యక్రమం సూపర్‌వైజర్ జి.లక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించారు. మూడు సంవత్సరాలు పైబడిన పిల్లలను అంగన్‌వాడీలో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో టీచర్ల లక్ష్మి, మాలతికుమారి, రాంబాయి, ఆయా శారద పాల్గొన్నారు.

కొత్తగూడెం గణేశ్ టెంపుల్, జూన్ 10: కొత్తగూడెం అర్బన్ సెక్టార్ రామవరం పరిధిలోని 4వ సెంటర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమాన్ని సీడీపీవో పద్మశ్రీ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చిన్నారుల మొదటి అడుగు అంగన్‌వాడీ నుంచే ప్రారంభమవుతుందని అన్నారు. అనంతరం చిన్నారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. సూపర్‌వైజర్ పార్వతి, టీచర్లు రాధిక, నాగమణి, జ్యోతి, మంగతాయి, మంజు, హెల్పర్లు పాల్గొన్నారు.

గంజాయి కేసులో యువకుల అరెస్ట్

అశ్వారావుపేట, జూన్ 10 : గంజాయి కేసులో ప్రమేయం ఉన్న ఎనిమిది మంది యువకులను పోలీసులు అరెస్ట్ చేశారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం సీఐ నాగరాజు వివరాలు వెల్లడించారు. పట్టణంలోని భద్రాచలం రోడ్డులో గత నెల 8వ తేదీన ఎస్సై యయాతి రాజు వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా ఉన్న ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారిని సోదాలు చేయగా రూ.2.75 లక్షల విలువైన ఐదున్నర కిలోల గంజాయిని గుర్తించి కేసు నమోదు చేశారు. ఈ కేసులో ప్రయేయం ఉన్న మరో ఎనిమిది మంది యువకులు తుపాకుల నరసింహారావు అలియాస్ విష్ణు, రమేష్, జి.రాకేష్, పమ్మిడి మణికంఠ, ముళ్ళగిరి రమేష్, టి.అనీల్, ఇర్షాద్, మస్తాన్ వలీలను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచినట్లు సీఐ తెలిపారు. సమావేశంలో ఎస్సైలు యయాతి రాజు, రామ్మూర్తి, పీఎస్సై అఖిల పాల్గొన్నారు.

సీపీఐ మహాసభలను జయప్రదం చేయండి

మణుగూరు టౌన్, జూన్ 10: ఈ నెల 26వ తేదీన జరిగే సీపీఐ మణుగూరు పట్టణ, మండల మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గాల సుధాకర్ పిలుపునిచ్చారు. మంగళవారం విఠల్‌రావునగర్‌లో జరిగిన సీపీఐ ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. వెంకన్న, రాములు, సదానందం, రాజయ్య, లక్ష్మయ్య, నర్సయ్య, వెంకన్న పాల్గొన్నారు.

అధికార పార్టీ నాయకుల ఆగడాలు అరికట్టాలి

ఇల్లెందు రూరల్, జూన్ 10 : అధికార పార్టీ కాంగ్రెస్ నాయకుల ఆగడాలను అరికట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం సీపీఎం మండల కమిటీ సమావేశం ఏలూరి భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులను బలవంతం పెట్టి, బెదిరించి గుత్తేదారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కేటాయించాలని కాంగ్రెస్ నాయకులు చూడడం సరికాదన్నారు. లబ్ధిదారులు వారి మాటలు వినకపోతే బిల్లులు త్వరగా మంజూరుకావనే భయాందోళనలో ఉన్నారన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారుల లిస్టులను సంబంధిత కార్యాలయాల ఎదుట ప్రదర్శించాలన్నారు. పాత డిజైన్ ద్వారానే సీతారామ ప్రాజెక్టును నిర్మించి జిల్లాకు సాగు, తాగునీరు అందించాలన్నారు. ఏజే రమేష్, అబ్దుల్‌నబీ, ఆలేటి కిరణ్, తాళ్లూరి కృష్ణ, మోహన్‌రావు, సుల్తానా, మాదారపు వెంకటేశ్వర్లు, సంధ్య పాల్గొన్నారు.

హామీల అమలుకు కట్టుబడి ఉన్నాం..

కొత్తగూడెం సింగరేణి, జూన్ 10: సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల సందర్భంగా కార్మికులకు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్ అన్నారు. ఆ హామీలను అమలు చేయడంలో భాగంగా విద్య, వైద్యం, నివాస స్థలాల కేటాయింపు తదితర అంశాలపై ఇటీవల జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో యాజమాన్యం సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. ఈ మేరకు కొత్తగూడెంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే ఆర్జీ2 ఏరియాలో సీబీఎస్ఈ విద్యా విధానాన్ని అమలు పరుస్తున్నారని, మిగతా ఏరియాలలో కూడా త్వరలో సీబీఎస్ఈ విధానాన్ని ప్రారంభిస్తారని అన్నారు.

చిన్న నిర్లక్ష్యమే ప్రమాదాలకు మూలం

కొత్తగూడెం ఏరియా సేఫ్టీ ఆఫీసర్ వెంకటేశ్వర్లు

రామవరం, జూన్ 10: చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెను ప్రమాదాలకు దారి తీస్తుందని సింగరేణి కొత్తగూడెం ఏరియా సేఫ్టీ ఆఫీసర్ వెంకటేశ్వర్లు అన్నారు. అందుకని ప్రతి ఒక్కరూ భద్రతా నియమాలను తప్పకుండా పాటించాలని సూచించారు. ప్రాణాంతక ప్రమాదాల నివారణకు సంబంధించిన ప్రత్యేక భద్రతపై వీకే వర్క్‌షాప్‌లో మంగళవారం జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. భద్రతా నియామాలు విస్మరిస్తూ చేసే చిన్న నిర్లక్ష్యమే ప్రాణాంతక ప్రమాదాలకు మూలమవుతుందని అన్నారు. కాబట్టి పూర్తిస్థాయిలో రక్షణ సూత్రాలు పాటించి ప్రమాదాలకు గురికాకుండా సురక్షితంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ మధుకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏరియా డ్యూటీ సూపరింటెండెంట్ ఇంజినీర్లు శంకర్, అనీల్, సూపర్‌వైజర్ ఫోర్‌మెన్ నాగమోహన్, రాంచందర్, యాకుబుద్దీన్, గుమ్మడి వీరన్న, సముద్రాల శ్రీనివాస్, కరుణాకర్, నరేష్, టి.ఆర్ఎస్ రాజు, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం కోసం నిరీక్షణ

పాల్వంచ రూరల్, జూన్ 10: రేషన్‌బియ్యం కోసం చౌకదుకాణం వద్ద పడిగాపులు కాయాల్సి వస్తోందని మండలంలోని రెడ్డిగూడెం (పాండురంగాపురం) ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సదరు దుకాణ డీలర్ సమయపాలన పాటించకపోవడంతో బియ్యం తీసుకునేందుకు వచ్చిన తాము గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోందని కార్డుదారులు వాపోతున్నారు. తాము ఉదయాన్నే వచ్చినప్పటికీ తమలో కొందరికే బియ్యం ఇచ్చి బయటకు వెళ్లిపోతున్నాడని, మధ్యాహ్నం తర్వాత వచ్చి రద్దీ తక్కువగా ఉండే సమయంలో ఇస్తున్నాడని ఆరోపిస్తున్నారు. తాము కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తుంటామని, మూడు రోజులుగా తమ పనులు మానుకొని వచ్చినా ఇంకా బియ్యం ఇవ్వలేదని, ఫోన్ చేస్తే స్విచాఫ్ వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా, మంగళవారం కూడా చాలాసేపటి వరకూ కార్డుదారులు సదరు చౌకదుకాణం వద్ద డీలర్ కోసం పడిగాపులు కాశారు. ఇదే విషయమై తహసీల్దార్ దారా ప్రసాద్ సంప్రదించగా.. తాను విచారణ జరిపి చర్యలు తీసుకుంటానని, ప్రజలకు రేషన్ అందేలా చూస్తానని సమాధానమిచ్చారు.

దుకాణాల్లో నిబంధనలు పాటించాలి

ఇల్లెందు, జూన్ 10 : విత్తన దుకాణాల్లో నిబంధనలు పాటించకపోతే కఠినచర్యలు ఉంటాయాని కొత్తగూడెం డివిజన్ టాస్క్‌ఫోర్స్ ఏడీఏ యూ.నరసింహారావు హెచ్చరించారు. మంగళవారం టేకులపల్లి మండలంలోని కోయగూడెం, టేకులపల్లి గ్రామాల్లో విత్తన దుకాణాలను ఏవో అన్నపూర్ణతో కలిసి తనిఖీ చేశారు. బిల్లుపై కచ్చితంగా రైతు సంతకం, డీలర్ సంతకం ఉండేలా చూసుకోవాలని, రైతులు పంటకాలం ముగిసే వరకు బిల్లును భద్రపరుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

నేడు భద్రాద్రి రామయ్యకు జేష్టాభిషేకం

భద్రాచలం, జూన్ 10: భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో బుధవారం జరిగే జేష్టాభిషేక మహోత్సవానికి మంగళవారం సాయంత్రం అంకుర్పాణ నిర్వహించారు. పవిత్ర గోదావరి నది నుంచి తీర్థబిందెతో గోదావరి జలాలను మేళతాళాల మధ్య తీసుకొచ్చారు. అలాగే యాగశాలలో ప్రత్యేక హోమం నిర్వహించారు. నేడు ఆలయంలో జేష్టాభిషేక మహోత్సవం నిర్వహించనున్నారు. కాగా నేడు నిత్యకల్యాణాలను నిలిపివేయనున్నారు.

అంజన్నకు అభిషేకం.. రామయ్యకు కల్యాణం

భద్రాచలం, జూన్ 10: భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలోని దాసాంజనేయస్వామికి మంగళవారం అర్చకులు ప్రత్యేక అభిషేకం, తమలపాకులతో అర్చన నిర్వహించారు. ఈ సమయంలో అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. నిత్యకల్యాణ మండపంలో రామయ్య స్వామివారికి నిత్యకల్యాణం వైభవంగా జరిపించారు. విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కంకణదారణ, జీలకర్ర బెల్లం, మాంగల్యదారణ, వేద ఆశీర్వచనాన్ని వైదిక సిబ్బంది నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నేడు జేష్టాభిషేకం సందర్భంగా స్వామివారి నిత్యకల్యాణం నిలిపివేయనున్నారు.

నూతన పద్ధతులతో అధిక దిగుబడులు

కరివేద సాగును పరిశీలిస్తున్న ఏడీఏ రవికుమార్

అన్నపురెడ్డిపల్లి, జూన్ 10 : వ్యవసాయ సాగులో నూతన పద్ధతులను పాటించడం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చని ఏడీఏ రవికుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అన్నదైవం రెవెన్యూలో వరి విత్తనాలను నేరుగా విత్తిన పద్ధతిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ వరిపంటను కరివేద సాగు పద్ధతిలో విత్తుకోవడం వల్ల పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయని, రైతులకు వరి సాగు సులభతరంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఏవో అనూష, ఏఈవో ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు.

ఉద్యోగావకాశాలను సద్వినియోగం చేసుకోండి

జాబ్‌మేళా నిర్వహిస్తున్న వీవీసీ కంపెనీ ప్రతినిధులు

అశ్వారావుపేట, జూన్ 10 : ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జె.హేమంత్‌కుమార్, వీవీసీ గ్రూప్ సీఈవో పుట్టా శ్రీనివాసరావు విద్యార్థులకు సూచించారు. స్థానిక వ్యవసాయ కళాశాలలో వీవీసీ ట్రాక్టర్ కంపెనీ మంగళవారం జాబ్‌మేళా నిర్వహించింది. ఈ సందర్భంగా కంపెనీ ప్రాముఖ్యత, ఉద్యోగావకాశాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం కళాశాలకు చెందిన 20మంది విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్లేస్‌మెంట్ సెల్ ఇన్‌చార్జి డాక్టర్ ఆర్.రమేష్, కంపెనీ హెచ్ఆర్ అశోక్, మాధవి, మేనేజర్ సతీష్ పాల్గొన్నారు.

పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సు

అశ్వారావుపేట, జూన్ 10 : పుణ్యక్షేత్రాల సందర్శనకు సత్తుపల్లి డిపో నుంచి ప్రతి నెలా ప్రత్యేక బస్సు సర్వీస్ సౌకర్యాన్ని ఈ నెల 27వ తేదీ నుంచి కల్పిస్తున్నట్లు మేనేజర్ రాజ్యలక్ష్మి తెలిపారు. మంగళవారం దీనికి సంబంధించిన కరపత్రాలను స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో సీఐ నాగరాజుతో కలిసి విడుదల చేశారు. మరిన్ని వివరాలకు 9866619189, 9542698518 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో విలేజ్ బస్ ఆఫీసర్ ఆనందరావు, కంట్రోలర్ ఎన్‌వీఎస్ రావు, కేవీ రావు పాల్గొన్నారు.

వార్డుల విభజనను సవరించండి

మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నేతలు

అశ్వారావుపేట, జూన్ 10 : కొత్తగా ఏర్పడిన అశ్వారావుపేట మున్సిపాలిటీ వార్డుల విభజనలో లోపాలు ఉన్నాయని, వాటిని సవరించాల్సిందిగా బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి యూఎస్ ప్రకాశ్‌రావు, టౌన్ అధ్యక్షుడు సత్యవరపు సంపూర్ణ మున్సిపల్ అధికారులను కోరారు. ఏ ప్రాంతాన్ని ఏ వార్డులో కలిపితే ఓటర్లకు ప్రయోజనకరంగా ఉంటుందో వివరించారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం లిఖితపూర్వకంగా అభిప్రాయాలను తెలుపుతూ వినతిపత్రం అందజేశారు. పూర్వ వార్డుల విభజన వల్ల ఓటర్లు తీవ్ర గందరగోళానికి గురవటంతోపాటు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తున్నదని తెలిపారు. ఓటర్ల సౌకర్యార్థం వార్డులను సవరించాల్సిన ఆవశ్యకతను అధికారుల దృష్టికి తీసుకెళ్ళారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాసరావు కచ్చితంగా అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు.

గతంలో ఇచ్చిన పట్టాలకు భూములు చూపాలి

పాల్వంచ రూరల్, జూన్ 10: గతంలో ఇచ్చిన పట్టాలకు సంబంధించిన భూములకు చూపించి తమకు స్వాధీనం చేయాలంటూ మండలంలోని పాండురంగాపురం రైతులు కోరారు. ఈ మేరకు పాండురంగాపురం రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ గ్రామసభలో తహసీల్దార్ దారా ప్రసాద్‌ను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. 1986లో 70 మంది రైతులకు పాసు పుస్తకాలు ఇచ్చారని, కానీ ఆ భూమి ఎక్కడుందో ఇప్పటికీ తమకు తెలియదని, ఇప్పటికైనా ఆ భూమిని తమకు ఇప్పించాలని కోరారు. ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. కాగా, ఈ గ్రామసభలో 135 దరఖాస్తులను తహసీల్దార్ దారా ప్రసాద్ స్వీకరించారు. అదే విధంగా 126 సర్వే నంబర్‌లో ఉన్న భూమిని సర్వేచేసి గిరిజన రైతులకు ఇవ్వాలని రైతులు భద్రూనాయక్, బాణోత్ భరత్ తదితరులు కోరారు.

రైతులకు ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు
• రైతులు పామాయిల్ పంట సాగు చేయాలి. ఇది తక్కువ ఖర్చు, కోతుల బెడద లేకుండ సుమారుగా 25-30సం॥ల వరకు దిగుబడినిచ్చే నూనె పంట • ముసగ సాగు చేయండి.దీనికి అయ్యే ఖర్చు వరి పత్తి, మొక్కజొన్న పంటలకు అయ్యే ఖర్చు కంటే తక్కువ. మునగాకులోని ప్రతి భాగం ఉపయోగకరం. • బయోచార్ (పంట వ్యర్థాలతో బొగ్గు తయారి) ఎండిన పత్తి, మొక్క జొన్న తదితర పంటల వ్యర్థాలతో తయారు చేస్తారు. దీన్ని రైతులే స్వయంగా తమ పంట పొలాల్లో తయారు చేసుకోవచ్చు. తద్వారా సేంద్రియ కర్బన శాతం మట్టిలో పెరుగుతుంది. • వరి పంటలో నాటు పద్ధతి కాకుండా నేరుగా వెదజల్లే విధానం చేయాలి. దీని వలన విత్తనం ఆదా అవుతుంది. ఖర్చు తగ్గుతుంది సకాలంలో విత్తనము పటుతుంది. పంట కాల పరిమితి తగ్గుతుంది. • పారంపాండు (నీటి కుంటలు) నిర్మాణం చేయాలి. భూగర్భ జలాలు పెంపొందించు కొవచ్చు. తద్వారా తక్కువ ఖర్చుతో బోర్‌వెల్ నిర్మాణము చేసుకోవచ్చును.
• పత్తిలో అధిక సాంద్రత పద్ధతి విధానం చేయాలి. దీని వలన పంట దిగుబడి పెరుగుతుంది. • బిందు/తుంపర సేద్యం ద్వారా ఎరువుల వృథాను అరికట్టవచ్చును. వేస్టది కంపోజర్‌ను కూడా డ్రిప్ విధానం ద్వారా అందించవచ్చును.

బి.తాతారావు సహాయ వ్యవసాయ సంచాలకులు పినపాక నియోజకవర్గం, మణుగూరు

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

సంక్షిప్తం

నాయీబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడిగా కరుణాకర్

దుమ్ముగూడెం, జూన్ 10: దుమ్ముగూడెం మండల నాయీబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పొడకలపల్లి కరుణాకర్, ఉపాధ్యక్షుడిగా రామవరపు మధు, కార్యదర్శిగా శంకరి ప్రసాద్‌ను ఎన్నుకున్నారు. గౌరవ సభ్యులుగా పొడకలపల్లి సుంకర కన్న